


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 123 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 5 నవంబర్ 2024 | వెల : 4/-




## మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తాం

- సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది
- పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండి
- అమరవీరుల స్తూపం వద్దకు వస్తారా?
- గంగాపురం, బండికి పొన్నం సవాల్
- మాజీ సర్పంచ్‌ల బకాయిలపై ప్రకటన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

హైదరాబాద్

తెలంగాణలోని ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి - మిగతా3లో

## పాదయాత్రకు సిద్ధమైన

# సీఎం రేవంత్

- ఈ నెల 8న ముఖ్యమంత్రి పాదయాత్రకు శ్రీకారం
- మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు వెళ్లనున్నారు
- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు సీఎం రేవంత్
- యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన షురూ కానుంది



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పాదయాత్ర చేసేందుకు సీఎం సిద్ధమయ్యారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు సీఎం రేవంత్. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన షురూ కానుంది. ఈ నెల 8న కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. యాదాద్రి - మిగతా3లో



## జార్ఖండ్‌లో బీజేపీదే అధికారం

- ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుంది
- రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరింది
- ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది
- గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనది
- జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు



## 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీల్లో మార్పు

- మొత్తం మూడు రాష్ట్రాల్లోని పలు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలను వారం రోజులపాటూ వాయిదా
- సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం
- నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 20కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడి
- ఉప ఎన్నికలపై ఈసీ కీలక నిర్ణయం

2



## తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయింది

- దక్షిణాదికి అన్యాయమంటూ దుష్ప్రచారం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బండి సంజయ్ తీవ్ర విమర్శలు
- సీఎం ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయిందని విమర్శ
- ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లయిందన్న సంజయ్

హైదరాబాద్

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయిందని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ విమర్శించారు. అమెరికాకు చెందిన ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ ఎన్నారై నేతలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తెలంగాణలో ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారయిందన్నారు. చాలా తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. దక్షిణాదికి అన్యాయం అంటూ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. హామీల అమలులో మీడియా ప్రచారం తప్ప ప్రజలకు చేసిందైతే ఏమీ లేదన్నారు. తెలంగాణలో మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ - మిగతా3లో

## ఇందిరమ్మ ఇళ్ల కోసం

# ప్రత్యేక యాప్

- ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన
- పేదవారు, బహు పేదవారి కేటగిరీ కింద తొలుత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి
- త్వరలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని వెల్లడి
- రెండో విడతలో రేషన్ కార్డు ఉంటేనే ఇళ్లు ఇస్తామని స్పష్టీకరణ



ఖమ్మం

ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు.మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన - మిగతా3లో



## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

- ఢిల్లీ సర్కారును ప్రశ్నించిన 'సుప్రీం'
- దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది
- దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు
- నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు?
- వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశం

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

- బస్సు లోయలో పడడంతో 36 మంది దుర్మరణం
- సోమవారం ఉదయం మార్చులా వద్ద యాక్సిడెంట్
- ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు
- రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది




## తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల

- నోటిఫికేషన్‌ను విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ
- ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష

హైదరాబాద్

తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యా శాఖ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో తెలిపింది. అందులో - మిగతా3లో



# జార్ఖండ్‌లో బీజేపీదే అధికారం

**చాయ్‌బస, జార్ఖండ్:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారం మరింత ఊపందుకుంది. ప్రధాన పార్టీలన్నీ ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు.

" ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార?ండ్ రాష్ట్రాలు వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన



వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార?ండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం–కాంగ్రెస్–ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార?ండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటు దారులకు జేఎంఎం–కాంగ్రెస్– ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. "చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయి" అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**జారా?ండ్ అభివృద్ధికి గుదిబండ జేఎంఎం**

రాంచీ: జార్ఖండ్‌లో మెరుగైన సౌకర్యాలు, రైతుల సంక్షేమం, రాష్ట్రంలో పరిశ్రమల పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ జేఎంఎం ప్రభుత్వం మోకాలడ్డుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి కూడా రెట్టింపు వేగంతో దూసుకుపోతుందని చెప్పారు. గఢవాలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, జారా?ండ్ అభివృద్ధికి జేఎంఎం ప్రభుత్వం అడ్డుపడేందుకు ప్రయత్నించినప్పటికీ రాష్ట్ర మౌలిక వసతులపై పెద్దఎత్తున కేంద్రం దృష్టిసారించినట్టు చెప్పారు.

జార్ఖండ్‌కు పటిష్టమైన రోడ్ల కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ పనులు సాగుతున్నాయని మోదీ చెప్పారు. జదదీశ్‌పూర్, హల్దిదాయ, బొకారో గ్యాస్ పైప్‌లైన్లతో రాష్ట్ర ప్రజలకు తక్కువ ధరకు గ్యాస్ అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రాన్ని బలోపేతం చేసేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోదన్నారు. దేశ నూరవ స్వాతంత్ర్య దినోత్సవాల నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలనే సంకల్పంతో యావద్దేశం ముందుకు వెళ్తున్న తరుణంలో జారా?ండ్ ఎన్నికలు జరుగుతున్నాయని మోదీ గుర్తుచేశారు. గఢవాలో ర్యాలీ అనంతరం రాంచీకి ప్రధాని వెళ్తారు. కాగా, జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా నవంబర్ 13, నవంబర్ 20 తేదీల్లో జరగనున్నాయి. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు.

**జార్ఖండ్‌లో యూసీసీ**

మరోవైపు, జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా బీజేపీ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే యూసీసీని అమలు చేస్తామని, అయితే, గిరిజనులను మాత్రం చట్టపరిధిలోకి తీసుకురామని భరోసా ఇచ్చారు. పరిశ్రమలు, గనులతో నిర్వాసితులైన ప్రజలకు పునరావాసం కల్పించేందుకు డిస్‌ప్లేస్‌మెంట్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు.

### పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన గంటల వ్యవధిలోనే..

# మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలగిన మనోజ్ జరాంగే!

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. పలు పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ విషయమై మరాఠా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్ యూటర్న్ తీసుకున్నారు. 'మహా' ఎన్నికల నుంచి వైదొలిగారు. కాగా, నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు పోటీ చేస్తారని మనోజ్ జరాంగే ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన పార్టీ తరఫున ఏడుగురు అభ్యర్థులను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా మరో ఆరు నియోజకవర్గాల్లో అధికార పార్టీ కూటమి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మరో 2 నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే యూటర్న్ తీసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలిగారు. 'ఒకే కులం బలంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం అసాధ్యం.



మనం రాజకీయాల్లోకి కొత్త. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోతే ఆ కులానికి అవమానం. అందుకే మరాఠా అభ్యర్థులందరినీ అభ్యర్థిస్తున్నాను.. తమ నామినేషన్లను ఉపసంహరించుకోండి' అని అన్నారు. మరాఠాలకు న్యాయం చేయని వారిపై మాత్రమే పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా, విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతంగా సాగిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనలకు సామాజిక కార్యకర్త అయిన మనోజ్ జరాంగే నేతృత్వం వహించారు. గతేడాది నుంచి ఏకంగా ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగారు. అప్పటి నుంచి ఆయన పేరు నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఈ దీక్షతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనతో చర్చలు కూడా జరిపింది. జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'మహాయతి' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కట్టాయి. ఈ క్రమంలో ఆయన అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించనుండగా.. 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

### లంచ్ బాక్స్ మరచిపోయారంటూ ఆఫీస్‌కు వెళుతున్న భర్తకు భార్య ఫోన్..

# అదృష్టం తలుపు తట్టింది

**లంచ్‌కు ఏమైనా దొరుకుందేమోనని షాపుకు వెళ్లి లాటరీ టికెట్ కొన్న వ్యక్తి**

**వరించిన రూ.25.24 కోట్ల అదృష్టం**

**సంతోషంలో ఎగిరి గంతేసిన సాధారణ ఉద్యోగి**


లంచ్ బాక్స్ మరచిపోయారంటూ ఆఫీస్‌కు వెళుతున్న ఓ వ్యక్తికి అతడి భార్య ఫోన్ చేసి చెప్పడం వారి తలరాతనే మార్చేసింది. అదృష్టవంతులను చేసింది. ఏకంగా కోటీశ్వరు లుగా మార్చివేసింది. అమెరికాలో జరిగిన ఆసక్తికరమైన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మిస్సోరికి చెందిన ఓ సాధారణ ఉద్యోగిని ఏకంగా 3 మిలియన్ డాలర్ల లాటరీ (సుమారు రూ.25.24 కోట్లు) వరించింది. లాటరీ విజేత ఆ రోజు ఆఫీస్‌కు వెళ్లేటప్పుడు లంచ్ బాక్స్ మరచిపోయి బయలుదేరాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత భార్య ఫోన్ చేసి లంచ్ బాక్స్ మరచిపోయారంటూ చెప్పింది. అయితే బాక్స్ కోసం వెనక్కి వెళితే ఆఫీస్‌కు చేరుకోవడం ఆలస్యం




అవుతుందని భావించి.. మధ్యాహ్నం తినడానికి ఏమైనా దొరుకుతుందేమో చూసేందుకు దగ్గరలోనే ఉన్న కిరాణా దుకాణానికి వెళ్లాడు. అయితే ఆ దుకాణం వద్ద అతడికి 'మిలియనీర్ బక్స్' స్ర్కాచర్స్ గేమ్ లాటరీ కనిపించింది. గరిష్ఠ బహుమతి 3 మిలియన్ డాలర్లు అని రాసి ఉండడాన్ని చూశాడు. 60 డాలర్లు పెట్టి ఒక టికెట్ కొనుగోలు చేశాడు. కార్డు స్కాన్ చేసి చూస్తే డిస్‌ప్లేపై విజేత అని ఉంది. తొలుత నమ్మలేకపోయాడు. కాస్త తేరుకున్నాక ఆనందంతో ఎగిరి గెంతేశాడు. "నేను సాధారణంగా 30 డాలర్ల టిక్కెట్‌లను కొనుగోలు చేయను. ఇంతకు ముందు కొన్ని ఇతర స్ర్కాచర్స్ టిక్కెట్‌లపై గెలిచి ఉండడంతో మళ్లీ 60 డాలర్లతో టికెట్ కొనాలని అనుకున్నాను. టికెట్‌ను స్కాన్ చేసి చూస్తే విజేత అని ఉంది" అని ఉద్యోగి అమితానందం వ్యక్తం చేశాడు. తాను పూర్తిగా ఆశ్చర్యపోయానని, నమ్మలేకపోయానని ఆనందాన్ని పంచుకున్నాడు. వెంటనే భార్యకు ఫోన్ చేసి విషయాన్ని చెప్పానని చెప్పాడు. భార్యను ఆట పట్టించడం తనకు అలవాటు అని, అందుకే లాటరీ గెలుచుకున్న విషయాన్ని నమ్మించడానికి కొంత సమయం పట్టిందని చెప్పాడు.


# ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం..

ఉత్తరాఖండ్ లో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. దీంతో 36 మంది ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. ఘటనా స్థలంలో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. అల్మోరా జిల్లా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గర్వాల్ నుంచి కుమావూ వెళుతున్న బస్సు మార్చులా వద్ద అదుపుతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న 200 అడుగుల లోయలో పడిపోయింది. దీంతో బస్సులోని 40 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. అందులో 20 మంది అక్కడికక్కడే చనిపోయారు. స్థానికుల సమాచారంతో వేగంగా స్పందించిన అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రెస్క్యూ ఆపరేషన్ లో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. బాధితులను కాపాడేందుకు శ్రమిస్తున్నారు. గాయపడ్డ ప్రయాణికులను దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో పరిస్థితి విషమించడంతో మరో 16 మంది కన్నుమూశారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానంటూ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం అందజేస్తామని తెలిపారు. గాయపడ్డ వారికి రూ.లక్ష చొప్పున సాయం ప్రకటించారు. ఈ



ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు సీఎం ధామి తెలిపారు.

## కర్ణాటకలో గ్లాస్ కోటెడ్ మాంజాపై నిషేధం



**బెంగళూరు :** సంక్రాంతి పండుగకు రెండు నెలల ముందే కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో జనవరి మొదటి వారం నుంచే కైట్స్ ఎగరేస్తుంటారు. ఈ పతంగులను ఎగురవేసేందుకు మాంజా వినియోగిస్తుంటారు. అయితే జంతువులు, పక్షులకు, మనషులకు హానీకరం కలిగించే మెటల్ లేదా గ్లాస్ కోటెడ్ మాంజాపై నిషేధం విధిస్తూ కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పతంగుల ఎగురవేతకు కేవలం కాటన్ థ్రెడ్ వినియోగించాలని ప్రభుత్వం సూచించింది. గతంలో చైనా మాంజాపై నిషేధం విధించిన ప్రభుత్వం.. ఈ ఏడాది జంతు ప్రేమికుల విజ్ఞప్తుల మేరకు గ్లాస్ లేదా మెటల్ పౌడర్‌తో తయారు చేసే మాంజాను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. చైనా మాంజాతో పాటు గ్లాస్ కోటెడ్ మాంజా వినియోగించడం వల్ల జంతువులు, పక్షులతో పాటు మనషుల ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చూశామని, ఈ నేపథ్యంలోనే ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్‌ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ గురువారం వ్యాఖ్యానించారు. శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి ఇంట్లోనే ఉండటమే మంచిదని, ఉదయాన్నే బయటకు వెళ్లకుండా ఉండాలని డాక్టర్ సలహా ఇచ్చారన్న ఆయన.. వాయుకాలుష్యం పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

## 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీల్లో మార్పు



ఎన్నికల సంఘం కీలక నిర్ణయం ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 13వ తేదీన పలు అసెంబ్లీ స్థానాలకు జరగాల్సిన ఉప ఎన్నికల తేదీల్లో కీలక మార్పు చేసింది. మొత్తం మూడు రాష్ట్రాల్లోని పలు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలను వారం రోజులపాటూ వాయిదా వేసింది. కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 14 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆరోజున పలు మతపరమైన కార్యక్రమాల కారణంగా బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, ఆర్జేడీ సహా పలు రాజకీయ పార్టీలు పోలింగ్‌ను వాయిదా వేయాలని ఈసీని కోరాయి. సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు ఈసీ దృష్టికి తీసుకెళ్లాయి. వారి అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ ప్రకటించింది. నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 20కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ప్రభావితమైన 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేరళలోని పాలక్కాడ్, పంజాబ్‌లోని డేరా బాబా నానక్, చబ్బేవాల్, గిద్దర్ బాహా, బర్నాల్, యూపీలోని ఖైర్, మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, కర్హాల్, సిషామౌ, ఫుల్‌పూర్, కతేహరి, మజావాన్ ఉన్నాయి. అయితే, ఆయా నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపులో మాత్రం ఎలాంటి మార్పూ చేయలేదు.

## ఆగ్రాలో కుప్పకూలిన మిగ్-29 విమానం



**ఆగ్రా:** ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా సమీపంలో మిగ్–29 యుద్ధ విమానం సోమవారంనాడు కుప్పకూలింది. అయితే విమానంలోని ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు. వైమానిక విన్యాసాల కోసం ఫైటర్ జెట్ పంజాబ్‌లోని అదంపూర్ నుంచి ఆగ్రా వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. విమానం కుప్పకూలిన వెంటనే పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనపై విచారణ ఆదేశించినట్టు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. విమానం కుప్పకూలడానికి కొద్ది ముందే పైలెట్లు ఇద్దరూ విమానం నుంచి దూకేయడంతో సురక్షితంగా బయటపడినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. కగారోల్ లోని సోనిగ గ్రామం సమీపంలోని పొలాల మధ్యలో ఫైటర్ జెట్ కూలగడంతో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. విమానం నేలకు తాగగానే ముక్కచెక్కలైందని, మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయని స్థానికులు తెలిపారు. కాగా, మిగ్–29 విమానం కుప్పకూలిన ఘటనలు గతంలోనూ చోటుచేసుకున్నాయి. సెప్టెంబర్ 2న రాజస్థాన్‌లోని బర్మేర్‌లో మిగ్–29 కుప్పకూలింది. సాంకేతిక కారణాలతో జెట్ కుప్పకూలగా, పైలట్ మాత్రం సురక్షితంగా బయటపడ్డాయి. బర్మేర్ సెక్టార్‌లోని ఎయిర్ ఫోర్స్ బేస్‌లో శిక్షణా విమానంగా దీన్ని వినియోగిస్తున్నారు.

# పాదయాత్రకు సిద్ధమైన సీఎం రేవంత్

-మొదటిపేజీ తరువాయి

శ్రీ లక్ష్మీనారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

అనంతరం వైటీడీఏ జిల్లా అధికారులతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్ర చేయనున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయనున్నారు సీఎం. తరువాత మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షించనున్నారు.

కాగా.. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. అయితే ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మూసీ ప్రక్షాళనే తప్పు అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనను సీఎం తప్పుబట్టారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతేకానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలెవరూ సుముఖంగా లేరన్నారు. అక్కడనున్న వారికి న్యాయం



చేసేందుకు సూచనలు ఏమన్నా ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సిద్ధమయ్యారు సీఎం రేవంత్.

**8న యాదాద్రికి రేవంత్**

నల్గొండ : సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 8వ తేదీన యాదాద్రికి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఇప్పటికే ఓసారి యాద్రాద్రిలో పర్యటించగా ఇది రెండోసారి. సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నిన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కలెక్టర్ తో కలిసి గుట్ట కింద ఉన్న హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. 8వ తేదీ ఉదయం యాదాద్రిలో స్వామివారిని దర్శించుకోబుతున్నట్టు సమాచారం. అనంతరం పెండింగ్ లో ఉన్న ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించబోతున్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా ప్రధాన ఆలయ విమాన గోపురం స్వర్ణతాపడం పనులపై ఆయన సమీక్ష చేయబోతున్నారట. దీంతో ఆలయ అభివృద్ధిపైనా కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి రెండోసారి యాదాద్రికి వస్తుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కార్తీకమాసం కావడంతో భక్తుల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి సీఎం పర్యటనకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మొదటిసారి సీఎం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.

**సీఎంను కలిసిన కృష్ణయ్య**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య కలిశారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య,ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిషర్ మెన్ కమిషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, బీసీ సంఘం నేతలు.. ముఖ్యమంత్రిని కలిశారు. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నేతలు. హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నేతలు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# హైదరాబాద్‌లో ఆ ఒక్క పని చేయండి

## రాహుల్ గాంధీకి లేఖ రాసిన కేటీఆర్

**హైదరాబాద్ :** రాహుల్ జీ.. మీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఇబ్బందులు పెడుతోంది. రైతులు భాదలు పడుతున్నారు. ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణను అవినీతి తెలంగాణ చేశారు. వీటికి సమాధానం చెప్పండి. ముందుగా తెలంగాణ ప్రజలకు మీరు మోసం చేసినందుకు క్షమాపణ చెప్పాలి. ఇది మాజీ మంత్రి కేటీఆర్ తాజాగా జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి రాసిన లేఖ సారాంశం.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఒక్కరోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్ వస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు రాహుల్ పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అయితే ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ మాత్రం తనదైన శైలిలో రాహుల్ కు విమర్శనాస్త్రాలు సంధించింది. రేపు రాహుల్ పర్యటన ఉండగా, మాజీ మంత్రి కేటీఆర్ అనూహ్యంగా లేఖ రాశారు.ఇంతకు కేటీఆర్ రాసిన లేఖలో ఏముందంటే.. త్వరలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనుండగా, ఏడాదిలోనే పదేళ్ల విధ్వంసం జరిగిందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజలు పిలిస్తే క్షణాల్లో వస్తానన్న రాహుల్ గాంధీ ఇన్నాళ్లు ఎక్కడ ఉన్నారు, ఇప్పుడెందుకు వస్తున్నారంటూ ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు



అంటూ ఎన్నికల వేళ రాహుల్ హామీ ఇచ్చారు కానీ .. వాటిని అమలు మరిచారు. అందుకు ముందుగా తెలంగాణ ప్రజలకు రాహుల్ క్షమాపణ చెప్పాలని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.ఏడాదిలోనే అన్ని వర్గాలను రోడ్డెక్కించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, మీ ప్రభుత్వ వైఫల్యాల చిత్రగుప్తుడి చిట్టా అంతా తన దగ్గర ఉన్నట్లు తెలిపారు. మీ ముఖ్యమంత్రి ప్రజలను హింసిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని, రాహుల్ గాంధీకి దమ్ముంటే హైడ్రా, మూసీ బాధితులకు వద్దకు వెళ్లాలంటూ సవాల్ విసిరారు. మీ చేతగాని పాలనతో రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల ఇబ్బందులు పడ్డారని, పార్టీ ఫిరాయింపులతో రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న మీ ముఖ్యమంత్రికి ఎందుకు అండగా ఉన్నారని ఘాటుగా కేటీఆర్ ప్రశ్నించారు.మీ అనుమతితోనే అదానీతో దోస్తీ, మూసీ ప్రాజెక్ట్ చేపడుతున్నారు, మీరు ఎలా అనుమతి ఇచ్చారంటూ లేఖ ద్వారా కేటీఆర్ తెలిపారు. అభివృద్ధి పథంలో ఉన్న తెలంగాణను అవినీతి తెలంగాణగా మార్చారని, తెలంగాణ ప్రజల తరఫున అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారం కోసం హామీలిచ్చి సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ తరపున రాహుల్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.కేటీఆర్ లేఖ రాసిన తీరుపై కాంగ్రెస్ భగ్గుమంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి, రుణమాఫీ, జాబ్ క్యాలండర్, డీఎస్సీ నోటిఫికేషన్, సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, యూనివర్శిటీ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా, వీటి గురించి కేటీఆర్ లేఖలో ప్రస్తావించి ఉంటే బాగుండేదని విమర్శిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా ఉన్న కేటీఆర్ ని మించిన నాయకుడు లేడంటూ కాంగ్రెస్ నాయకులు రిప్లై ఇస్తున్నారు.

### తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

భాగంగానే ఈ ఏడాది మే 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఫలితాలు కూడా విడుదల అయ్యాయి. ఇక రెండో టెట్‌కు నవంబర్‌లో నోటిఫికేషన్ జారీ చేస్తామని గతంలో ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలోనే ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. టెట్ పేపర్–1కు డీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు కాగా... టెట్ పేపర్–2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు. ఇక టెట్ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు తొమ్మిది సార్లు పరీక్షలు జరగగా.. జనవరిలో పదోసారి జరగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్‌ను నిర్వహిస్తుండటం గమనార్హం. కాగా, స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందాలంటే టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో ఈసారి వేలాది మంది సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంది.

### ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ :** ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు మెరుగైన ఫర్నిచర్, ల్యాబ్స్‌పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యానగర్ జామై ఉస్మానియా పాఠశాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు..కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తోందన్నారు దివాళకోరు, దగాకోరు రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఇచ్చిన హామీలకే గతిలేదని, కొత్తగా మళ్లీ హామీలిస్తున్నారన్నారు.

# హైదరాబాద్‌కు రాహుల్

**హైదరాబాద్ :** రెండు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయ్. ప్రతి నిమిషం విలువైనది ఈ సమయంలో.. కానీ తెలంగాణ ప్రజలకు తానెప్పుడూ అండగా ఉంటానని, అవసరమైన సమయంలో పిలిస్తే వస్తానంటూ ఇచ్చిన హామీ మేరకు మా నేత రాహుల్ గాంధీ వస్తున్నారు. అది మా నేత నైజం అంటూ తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. హైదరాబాద్ పర్యటన నిమిత్తం రాహుల్ గాంధీ రేపు వస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా కులగణన ఎన్నో దశాబ్దాల తర్వాత జరుగుతున్న నేపథ్యంలో రాహుల్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే రాహుల్ పర్యటన సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు బిజీబిజీ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అధ్వర్యంలో రాహుల్ కు స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు



సాగుతున్నాయిఈ సంధర్భంగా రాహుల్ పర్యటన గురించి మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ప్రచారం లో బిజీ షెడ్యూల్ ఉన్నా కూడా.. తెలంగాణ కు రాహుల్ గాంధీ వస్తున్నారన్నారు. కుల గణనకు అత్యంత ప్రాధాన్యం ఉన్నందున తమ నేత, హైదరాబాద్ పర్యటనకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 5వ తేదీన సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ కు చేరుకుంటారని, బిజీ షెడ్యూల్ ఉన్నందున రాహుల్ గంట సేపు మాత్రమే ఉంటారని తెలిపారు. కుల గణన లో ఎలాంటి అంశాలు ఉండాలో సూచించడం కోసం ఈ పర్యటన దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత గా కాంగ్రెస్ పార్టీ స్వీకరించిందన్నారు. భారత్ జోడో యాత్ర లో కుల గణన చేపట్టి ఆయా వర్గాల జనాభా ప్రకారం సంపద పంపిణీ జరగాలన్నది రాహుల్ గాంధీ ఆలోచనగా మహేష్ గౌడ్ పేర్కొన్నారు.రాష్ట్రంలో కుల గణన జరిగితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నది పార్టీ అభిమతమని, అందుకే తెలంగాణలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ గణనలో అనేక ప్రశ్నలు పొందుపరచడం జరుగుతోందని, ఇంకా ఎలాంటి అంశాలు ఉంటే సమగ్రంగా మరింత లోతుగా సర్వే తీరు ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంటుందని మహేష్ అభిప్రాయ పడ్డారు.ఇలాంటి చారిత్రాత్మక ప్రాధాన్యత గా ఉన్న గణనకు అన్ని వర్గాలు సహకరించాలని తెలంగాణ పీసీసీ చీఫ్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు చాలా పట్టుదలతో రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, తెలంగాణలో జరిగే కులగణన దేశానికి ఆదర్శంగా ఉంటుందన్నారు. రాహుల్ పర్యటనను కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మహేష్ గౌడ్ కోరారు.

### మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తాం

-మొదటిపేజీ తరువాయి



మోదీ కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం ప్రయోజనాలు చేకూర్చారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మమ్మల్ని ప్రశ్నించే ముందు గత పదేళ్లలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి రాష్ట్రానికి చేసింది శూన్యమని ఆయన గుర్తు చేశారు.

తెలంగాణకు గత దశాబ్ద కాలంలో ఏం చేసిందో చెప్పాలంటూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా సవాల్ విసిరారు. అమర వీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని వారిద్దరకు పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కేంద్ర మంత్రులు ఇద్దరిలో తెలంగాణ డీఎన్ఏ ఉంటే ఏమైనా చేసే వారని.. కానీ వారిలో అది లేదంటూ మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో వరద నష్టంపై నివేదికను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తమ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. అయితే వరదల వల్ల రూ. 10 వేల కోట్ల నష్టం జరిగితే.. కేంద్రం మాత్రం కేవలం రూ. 4 వందల కోట్లు మాత్రమే సాయం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను బిఅర్ఎస్ పార్టీ రెచ్చకొట్టే కార్యక్రమం ముగిశాక.. వారికి న్యాయం చేయడానికి తాము వెళతామన్నారీ మంత్రి పొన్నం ప్రభాకర్.

ఇక రాష్ట్రంలోని సర్పంచ్‌ల అంశంపై బీఆర్ఎస్ నేతల చేస్తున్న ఆరోపణలపై సైతం మంత్రి పొన్నం స్పందించారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో సర్పంచుల గురించి మాట్లాడ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ హయాంలో సర్పంచుల ఆత్మహత్యలకు కారణం అయిన వారే.. నేడు వారికి మద్దతుగా ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. సర్పంచులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయం అందరికి తెలుసునని చెప్పారు. కాస్తా ఓపిక పట్టాలని ఈ సందర్భంగా సర్పంచులకు మంత్రి పొన్నం సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని రైతులకు మంత్రి స్పష్టం చేశారు. సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండంటూ తెలంగాణలోని సర్పంచులకు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు.

### ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్



-మొదటిపేజీ తరువాయి

జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం రూరల్‌లో రూ.71 వేలు , అర్బన్‌లో లక్షా యాభై వేలు రూపాయలు ఇస్తుందని తెలిపారు.

ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలన్నారు. అప్పుడే స్థానిక పరిస్థితులపై పట్టు కలిగి ఉంటారన్నారు. సాధ్యమైనంత త్వరగా వారు పని చేస్తున్న గ్రామంలోనే ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల అజమాయిషీ ఉండాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.


ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పెన్షన్‌కు అర్హులైన వికలాంగులను గుర్తించాలన్నారు. అనర్హులకు ఎవరికీ పెన్షన్ ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. అర్హులకు ఎంతమందికి ఇచ్చినా ఇబ్బంది లేదని... అనర్హులకు మాత్రం ఒక్కరికీ ఇచ్చేది లేదన్నారు. రానున్న ఏడాది కాలంలో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని హామీ ఇచ్చారు.

మిగిలిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం భరించి పేదవారి చిరకాల స్వప్నం నెరవేరుస్తుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో పింక్ కలర్ చొక్కా వేసుకున్న వారికే స్కీంలు ఇచ్చారని.. వారు ఇంకా అదే భ్రమలో ఉన్నారని విమర్శించారు. గ్రామ సభలు పెట్టి మంత్రుల ద్వారా ఇళ్లను అప్రూవ్ చేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వానికి పేదవారికి అండగా ఉండాలనే ఆలోచన ఉందని స్పష్టం చేశారు.

అర్హులైన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో లక్షా యాభై వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని అన్నారు. కేవలం 91 వేల ఇళ్లు మాత్రమే కట్టి అందులో మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో 63 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వివిధ దశల్లో నిలిచిపోయాయని.. వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

### తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయింది

-మొదటిపేజీ తరువాయి



దుర్మార్గమన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు అప్పులపాలు కావడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. అధికారంలోకి రాగానే బిల్లులు చెల్లిస్తామన్న కాంగ్రెస్... ఇప్పుడు మాట తప్పడం సరికాదన్నారు. ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూడటం దారుణమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మాజీ సర్పంచ్‌ల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని... ఆ పార్టీకి క్యాడర్ కూడా లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాము వచ్చాక ఆదాయం కోసం కాకుండా ఆలయాల్లో ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. హిందూ ధర్మం, ప్రజల ఆలోచనకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఎన్నారైలకు సూచించారు.

# సంపాదకీయం

## మహారాష్ట్ర ఎవరి పక్షం?

ఈసారి మహారాష్ట్రలో, జార్ఖండ్‌లో సంక్షేమ మంత్రం పనిచేస్తుందా? బీజేపీ పట్టు బిగిస్తుందా? కాంగ్రెస్ పుంజుకుంటుందా? శాసన సభ్యుల సంఖ్య ఆధారంగా న్యాయపరంగా శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)లకు గుర్తింపు లభించినా ప్రజాకోర్టులో తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుంది? వంటి అనేక ప్రశ్నలకు నవంబర్ 20న ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారు. హర్యానాలో కిసాన్, జవాన్, పహిల్వాన్ ఆందోళనలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలకు తోడుగా పదేళ్ల బీజేపీ పాలనపై వ్యతిరేకత కార ణంగా అధికారం మార్పు ఖాయమని అందరూ భావించారు. అలాంటి క్లిష్ట సమయంలో బీజేపీ తన అభ్యర్థులను ముందుగానే ప్రకటించి సంఘటితంగా ప్రచారంలో దూసుకుపోయింది. రాష్ట్రంలో ప్రజాభిప్రాయాన్ని మలచడంలో ఆర్ఎస్ఎస్ బృం దాలు నిర్విరామంగా కృషి చేశాయి. నేరుగా బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేయమని కాకుండా దేశ ప్రయోజనాలు, హిందుత్వం, సుపరిపాలన, అభివృద్ధి, ప్రజాసంక్షేమం, అగ్నిపథ్ నియామకాలు, రైతు సమస్యలు వంటి అంశాల గురించి ప్రజలకు విడమరచి చెప్పి ప్రజాభిప్రాయాన్ని బీజేపీకి అనుకూలంగా మలచడానికి ఈ బృందాలు చేసిన కృషి సఫలం కావడం వల్ల అననుకూల వాతావరణంలో కూడా బీజేపీ విజయం సాధించింది. కాగా, హర్యానా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు, బలమైన దళిత నేత కుమారి సెల్జా ప్రచారానికి దూరంగా ఉండటం, ఆప్ పార్టీతో పొత్తు కుదుర్చుకోకపోవడం వంటి చర్యల వలన అనుకూల వాతావరణంలో కూడా కాంగ్రెస్ పరాజయం చెందింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థాయిలో విజయం సాధించకపోవడం, అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంతో ఖంగు తిన్న బీజేపీకి హర్యానా ఎన్నికల విజయం కొంత సంతృప్తిని మిగిల్చింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన ఓటమి ప్రభావంతో విపక్ష ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీకి బేరమాడే శక్తి తగ్గింది. 81 స్థానాలున్న జార?ండ్ అసెంబ్లీలో 70 స్థానాల్లో ఇండియా కూటమి పక్షాలైన జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం), కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తున్నా, సింహ భాగం జేఎంఎంకే దక్కనుందని సమాచారం. ఇక అసెంబ్లీ సీట్ల పరంగా ఉత్తరప్రదేశ్ తరువాత రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఎన్‌డీఏ, ఇండియా కూటములకు అత్యంత కీలకం. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యుబిటి) ఎన్సీపీ (శరద్ పవార్) కాంగ్రెస్‌తో కూడిన మహావికాస్ అఘాడి (ఎంవీఏ), బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)ల కూటమి మహాయుతి అలయన్స్ మధ్య తీవ్రమైన ద్విముఖ పోటీ నెలకొంది. సిద్ధాంతపరంగా వ్యతిరేకమైన కాంగ్రెస్ పార్టీతో పొత్తు వ్యతిరేకించి 2022లో శివసేన పార్టీని చీల్చి ఉద్ధవ్ ఠాక్రేను ముఖ్యమంత్రి పదవి నుంచి దించి బీజేపీతో కలిసి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తరువాత 2023లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని (ఎన్సీపీ) చీల్చి శరద్ పవార్ అన్న కుమారుడు అజిత్ పవార్ మహాయుతి కూటమిలో చేరి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహాయుతి 17 స్థానాల్లో, ఎంవీఏ 30 స్థానాల్లో విజయం సాధించారు. అయితే శాసనసభ ఎన్నికల్లో అంతక న్నా మంచి ఫలితాలు సాధిస్తామని ఎంవీఏ ఆత్మ విశ్వాసంతో ఉంది. 2019 శాసనసభ ఎన్నికల్లో 147 స్థానాల్లో పోటీ చేసినా హర్యానా ఎన్నికల నుండి గుణపాఠం నేర్చుకున్న కాంగ్రెస్ మహారాష్ట్రలో 85 సీట్లతో సరిపుచ్చుకుని మిత్రపక్షాలతో సయోధ్య నిలుపుకుంది. మహాయుతి కూటమిలో ప్రధాన పార్టీ అయిన బీజేపీ ఇప్పటికే 121 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతోంది. ఆ పార్టీ హర్యానాలో అనుసరించిన ఫార్ములా ప్రకారం చిన్న చిన్న ప్రజా సమూహాలతో ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాల సభ్యులు సమావేశం అవుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 1.25 లక్షల బృందాలతో ఇటువంటి భేటీలు జరిగాయని అంటున్నారు. మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ పార్టీల చీలిక అనంతరం జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికల ఫలితాల సరళిని పరిశీలిస్తే ఇండియా కూటమికి 43.71 శాతం, ఎన్డీఏ కూటమికి 43.55 శాతం ఓట్లు వచ్చినా కానీ 178 శాసనసభ స్థానాలున్న కీలకమైన పశ్చిమ మహారాష్ట్ర, విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో మహాయుతి కూటమి కన్నా ఎంవీఏ కూటమి సుమారు 9.73 శాతం ఆధిక్యతలో ఉండటం గమనార్హం. మరాఠ్వాడా ప్రాంతంలో నయితే మహాయుతి కూటమి కేవలం 29 శాతం ఓట్లు తెచ్చుకుని ఎంవీఏ కన్నా 15.7 శాతం వెనుకబడింది. ఈనేపథ్యంలోనే రాజకీయ లబ్ధికోసం మూడేళ్ల క్రితమే సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి, తిరస్కరించిన మరాఠా రిజర్వేషన్ అంశాన్ని తిరిగి తెరమీదకు తెచ్చారు. ఇండియా కూటమి పశ్చిమ మహారాష్ట్ర (47.8%), విదర్భ (46%), మరాఠ్వాడా (44.7%) ప్రాంతాల్లో ఆధిక్యత సాధించగా, ఎన్‌డీఏ కూటమి థానే, కొంకణి (47.8%), ముంబై (49.3%) ప్రాంతాల్లో ఆధిక్యత సాధించింది. ఉత్తర మహారాష్ట్ర ప్రాంతం లో ఇరు కూటములు దాదాపు సరి సమానంగా ఉన్నాయి. తొమ్మిది ఎస్సీ, ఎస్టీ లోక్‌సభ స్థానాల్లో కేవలం ఒక్క స్థానం మాత్రమే మహాయుతి కూటమి దక్కించుకోగలిగింది. శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాలలో శివసేన (యుబిటి) 16.52 శాతం, ఎన్సీపీ (శరద్ పవార్) 19.27 శాతం ఓట్లతో ముందంజలో ఉండగా శివసేన (ఏక్ నాథ్ షిండే) 12.95 శాతం, ఎన్సీపీ (అజిత్ పవార్) 3.60 శాతం ఓట్లతో వెనకబడ్డాయి. పార్లమెంట్ ఎన్నికల వ్యతిరేకతతో అప్రమత్తమైన ముఖ్యమంత్రి షిండే సుమారు లక్ష కోట్లు ఖర్చయ్యే 'లడ్కీ బహెన్' వంటి ఏడు ప్రజాకర్షక పథకాలను ప్రారంభించారు. రూ.20,151 కోట్లు రెవెన్యూ లోటు, రూ.1,10,355 కోట్ల ఆర్థిక లోటు, దాదాపు రూ.7 లక్షల కోట్లకు మించిన అప్పుల భారంతో సతమతమవుతున్న రాష్ట్రానికి ఈ పథకాలు తలకు మించిన భారంగా పరిణమించాయి. కొత్త పథకాల కోసం నిధుల మళ్లింపు వలన ఇప్పటికే అమలులో ఉన్న, ఉదాహరణకు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు ఇచ్చే పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆపేశారు. వివిధ ప్రాజెక్ట్ పనులు చేసిన గుత్తేదారులకు దాదాపు రూ.500 కోట్లు బకాయిలు ఉండటం వలన అభివృద్ధి పనులు నెమ్మదించాయి. కావున కేవలం అభివృద్ధి నినాదంతోనో లేదా సంక్షేమ మంత్రంతోనో అధికారంలోకి వచ్చేద్దామనే తంత్రాన్ని ప్రజలు ఈ మధ్య తిరస్కరిస్తున్నారు. ఈ సారి మహారాష్ట్రలో, జార్ఖండ్‌లో సంక్షేమ మంత్రం పనిచేస్తుందా? బీజేపీ పట్టు బిగిస్తుందా? కాంగ్రెస్ పుంజుకుంటుందా? శాసన సభ్యుల సంఖ్య ఆధారంగా న్యాయపరంగా శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)లకు గుర్తింపు లభించినా ప్రజాకోర్టులో తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుంది? వంటి అనేక ప్రశ్నలకు నవంబర్ 20న ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారు.

## 'సునామీ'లపై అవగాహన ఆవశ్యకత



సునామీలు అరుదుగా సంభవిస్తాయి. వస్తే మాత్రం మానవాళికి అమితంగా నష్టం చేకూరుస్తాయి. క్షణాల్లో ప్రాణాలను కబళిలిస్తాయి. ఊరూవాడ మొత్తాన్ని ఏకం చేస్తాయి. భారీగా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి కారణ భూతాలు అవుతాయి. సునామీ లపై ప్రజలలో అవగాహన స్థాయి పెంచేందుకు ప్రతియేటా నవంబర్ 5న ప్రపంచ సునామీ అవగాహన దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి పిలుపు నిచ్చింది. క్రీ.పూ. 426 ఆరంభంలో గ్రీకు చరిత్ర కారుడు తుసైదిదేస్ తన పుస్తకం పెలిపొంనేసియన్ యుద్ధ చరిత్రలో సునామి కలుగచేసే కారణముల గురించి చర్చించి, అవి భూకంపం వల్లే సంభవిస్తాయని చెప్పాడు. ప్రపంచ వ్యాప్తంగా వందేళ్లలో 58 సునామీలు సంభవించాయి. రెండున్నర లక్షల మంది మృత్యువాత పడ్డారు. 2004లో వచ్చిన సునామీతో సుమారు 2,40,000 మంది వరకు అసువులు బాసారు. మరో 48,000 మంది కనిపించకుండా పోయిన విషయం విదితమే. ఈ సునామీ 14దేశాల వారిని ప్రభావితం చేసింది. అంతకు ముందు 1960 మేలోనూ, 1945 నవంబర్‌లోనూ సునామీలు సంభవించాయి. జపాన్ కు చెందిన గోహి అనే రైతు 1985లో సముద్రం వెనక్కి వెళ్లడాన్ని గుర్తించాడు. శబ్ద తరంగాల్లో మార్పును గమనించాడు. దీంతో సునామీ రాబోతుందని గుర్తించాడు. ప్రజలకు హెచ్చరిక చేయడానికి తన వరిపొలం మొత్తాన్ని తగుల బెట్టాడు. ఈ మంటల ద్వారా ప్రజలు రానున్న ఉపద్రవాన్ని గుర్తిస్తారని భావించి రైతు ప్రజల ప్రాణరక్షణకు పూనుకున్నాడు. ఇలా ఆయన ప్రేరణతో "వరల్డ్ సునామీ అవేర్నెస్ డే" వచ్చింది. అప్పటి వరకు సునామీపై ముందస్తు సమాచారం అందించే కేంద్రం ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. దీంతో భారత ప్రభుత్వం కూడా తేరుకుని సునామీ హెచ్చరిక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు అప్పటికే ఇంకాయిస్ ద్వారా మహా సముద్ర సమాచార సేవలు అందుతుండడంతో దీనికి అనుబంధంగానే సునామీ హెచ్చరిక కేంద్రం నెలకొల్పింది. 2005 నుంచి 2007 వరకు ఆపరేషన్ ప్రక్రియ కొనసాగింది. 2007లో పూర్తి స్థాయిలో "ఇండియన్ సునామీ ఎర్లీ వార్నింగ్ సిస్టం" కేంద్రంగా అవతరించింది. మత్స్యకారులకు ఉపయోగకర సేవల కోసం హైదరాబాద్ లో 1999లో ప్రగతినగర్ సమీపంలో పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ (పీఎఫ్జెడ్)గా ఇంకాయిస్ ఆవిర్భవించింది. సునామీకి ముందు మొదట సముద్రంలో భూమి కంపిస్తుంది. అలా భూప్రకంపనలు జరిగిన 5%-%6 నిమిషాలకు ఇంకాయిస్ కు సమాచారం అందుతుంది. సముద్ర భూభాగంలో అమర్చిన సిస్మో మీటర్ల ఆధారంగా శాటిలైట్ ద్వారా భూకంపనలు జరిగిన సమాచారం ఇంకాయిస్ కు చేరుతుంది. ఆ తర్వాత భూకంపం ప్రభావంతో సునామీ ఉత్పన్నమయ్యే అవకాశం ఉందా? లేదా? అనే దానిపై దృష్టి సారిస్తారు. సముద్ర జలాలకు కొద్ది కి.మీ దూరంలో ఏర్పాటుచేసిన 'సునామీ బోయ్ నెట్వర్క్' పరికరాల ఆధారంగా కెరటాల ఎత్తు, వాయు దిశను పరిశీలించి సునామీని గుర్తిస్తారు. సునామీ అన్న పదం జపనీస్ భాషకు చెందింది. హార్బర్ కెరటం అని దీని అర్థం. సునామీలు ఏర్పడినప్పుడు రాకాసి అలలు 100 అడుగుల ఎత్తు వరకు వెళతాయి. పసిఫిక్ మహాసముద్రంలో రింగ్ ఆఫ్ ఫైర్ కారణంగానే 80 శాతానికి పైగా సునామీలు సంభవిస్తున్నాయి. సునామీ అలలు గంటకి 805 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఒక జెట్ విమానం స్పీడ్‌తో ఇది సమానం. ప్రపంచంలో జపాన్ తర్వాత అమెరికాలోని హవాయి, అలస్కా, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియాకు సునామీ ముప్పు ఎక్కువ. అందులో హవాయి దీవులకి ఉన్న ముప్పు మరెక్కడా లేదు. ప్రతీ ఏడాది అక్కడ సునామీ సంభవిస్తుంది. ప్రతీ ఏడేళ్లకి తీవ్రమైన సునామీ ముంచేస్తుంది. హిందూ మహాసముద్రంతో అనుబంధంగా ఉన్న 28 దేశాలకు సునామీ హెచ్చరికలు మన హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయని చాలా మందికి తెలియని విషయం. సముద్రాల్లో ఏర్పడే భూప్రకంపనల నుంచి సునామీ రాక.. సముద్రపు అలల ఎత్తు.. వేగం.. వాటి తీవ్రత ఏమేర ఉంటుందో నిమిషాల్లో భారత్ తో పాటు ఆయా దేశాలకు చేరవేసే 'విజ్ఞాన వాహిని' భాగ్యనగర సొంతమనే విషయం గర్వకారణం. నగర కీర్తి కెరటంగా 'ఇంకాయిస్' (భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం) పరిఢ విల్లుతోంది. ప్రపంచంలో మూడు దేశాల్లో సునామీ హెచ్చరిక కేంద్రాలు ఉంటే అందులో హైదరాబాద్ లోని ఇంకాయిస్ ఒకటి. మిగతా రెండు ఇండోనేషియా, ఆస్ట్రేలియా దేశాల్లో ఉన్నాయి. సముద్రంలో చేపలు ఎక్కువగా లభ్యమయ్యే ప్రాంతాలను గుర్తించి వారికి చేరవేసే కేంద్రంగా మాత్రమే ఉండేది. ఆ తర్వాత కొద్ది కాలానికి "ఓషియన్ స్టేట్ ఫోర్కాస్ట్ సేవలను" ప్రారంభించింది. సముద్ర భాగంలో వాయు దిశ, అలల వేగం, వాటి ఎత్తు, ఉష్ణోగ్రత వివరాలను అందించే సేవలకు అంకురార్పణ చేసింది. సునామీ, సముద్ర విపత్తులపై ఇంకాయిస్ విస్తృతమైన అవగాహన కల్పిస్తోంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో సునామీ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. సునామీ వచ్చే సమయంలో సంకేతాలు ఏవిధంగా ఉంటాయి, ప్రకృతి పరంగా జరిగే మార్పులు, ప్రమాదం నుంచి బయట పడేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది. ఆయా ఆధునిక పరికరాల ద్వారా సునామీ రాకను గుర్తించడమే కాకుండా తీరాన్ని ఎంత సమయంలో చేరుకుంటుంది, ఎంత ఎత్తులో కెరటాలు వస్తాయి, దాని తీవ్రత ఏమేర ఉంటుందో ఇంకాయిస్ అంచనా వేస్తుంది. అలా సేకరించిన సమాచారాన్ని జిల్లా స్థాయిలో ఉండే డిస్ట్రిక్ ఎమర్జెన్సీ సెంటర్లు, రాష్ట్ర స్థాయిలో ఉండే ఎస్ఈఓసీ (స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్), జాతీయ స్థాయిలో ఉండే ఎన్డీఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ), ఎంహెచ్ఏ (మినిస్ట్రీ ఆఫ్ హోం సైన్సెస్)లకు వెబ్సైట్, మెయిల్, ఎస్ఎంఎస్ ల ద్వారా కేవలం పది నిమిషాల లోపే చేరవేస్తుంది. మూడు స్థాయిల్లో ఇంకాయిస్ సమాచారం అందిస్తుంది. వార్నింగ్, అలర్ట్, వాచ్ స్థాయిల్లో సందేశం పంపుతుంది.

## ఆపన్నులకు అండగా రెడ్ క్రాస్



రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు వెనక ఒక మానవతా మూర్తి స్ఫూర్తి ఉంది. స్విస్ పౌరుడు జీన్ హెన్రీ డునాంట్ 1859 లో ఒక వ్యాపార పర్యటనలో, ఆధునిక ఇటలీలో సోల్ఫెరినో యుద్ధం పరిస్థితులకు డునాంట్ సాక్షిగా నిలిచాడు. ఆ యుద్ధంలో 40వేల మంది మరణించారు, అధిక సంఖ్యాకులు గాయపడ్డారు. గాయపడిన వారికి సాయం అందకుండా, రక్షణ లేకుండా పోయిన హృదయ విదారక దృశ్యాలు కళ్ళారా చూశాడు. తన జ్ఞాపకాలు, అనుభవాలను ఎ మెమరీ ఆఫ్ సోల్ఫెరినో పుస్తకంలో రికార్డ్ చేశాడు. ఆ సంఘటన 1863 లో ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ కమిటీ (ఐసిఆర్సి) ఏర్పాటుకు ప్రేరణనిచ్చింది. యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే "రెడ్‌క్రాస్ సొసైటీ". ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవా సంస్థలన్నింటిలో అతి పెద్దది. అది మానవతా ఉద్యమంగా రూపు దిద్దుకుంది. అలా ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల సమస్యలతో బాధ పడుతున్న, పేదలను ఆదుకోవాలనే ఉద్దేశం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవానికి ప్రేరణగా నిలుస్తున్నది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ వ్యవస్థాపకుడు హెన్రీ డునాంట్ మే 08, 1863లో జన్మించారు. ఆయన గౌరవార్థం ఆయన జయంతి రోజున ఈ ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. హెన్రీ డునాంట్ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కూడా. హెన్రీ డునాంట్,1859 జూన్ 24న వ్యాపారం పని మీద లావర్డి నగరానికి వెళ్ళాడు. ఆ సమయంలో ఫ్రాన్స్ ఆస్ట్రియాల మధ్యన జరుగుతున్న యుద్ధం వల్ల గాయపడిన వేలాది స్త్రీ పురుషులు ప్రథమ చికిత్స లేక మరణించడం చూశాక, హృదయ విదారకమైన దృశ్యం అయన మనస్సులో చెరగని ముద్ర వేసింది. తన స్వంత పని మరచిపోయి ఆపదలోనున్న వారందరికీ సహాయం చేశాడు. యుద్ధం ముగిసాక ఆయన ప్రజలందరికీ ... "యుద్ధాలలో గాయపడిన వారందరికి, తక్కిన వారందరూ సహాయం చేయాలి. ఇది మానవ ధర్మం." అని విజ్ఞప్తి చేశాడు. ఆయన విజ్ఞప్తి ప్రజలందరినీ ఆకట్టుకుంది. 1864లో జెనీవాలో అంతర్జాతీయ సమావేశం జరిగింది. రెడ్ క్రాస్ సంస్థాపనకు 14 దేశాలు తమ అంగీకారాన్ని తెలిపాయి. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత 14 వ అంతర్జాతీయ సదస్సులో అంతర్జాతీయ కమిషన్ శాంతికి ప్రధాన సహకారిగా రెడ్‌క్రాస్‌ను ప్రవేశ పెట్టింది. టోక్యోలో 1934లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ట్రూస్ సూత్రాలను ఆమోదించారు. అనంతరం రెడ్ క్రాస్ ను వివిధ ప్రాంతాలలో కూడా వర్తింప జేశారు.యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే రెడ్‌క్రాస్ సొసైటీ.తొలి రోజుల్లో యుద్ధాల్లో గాయపడిన సైనికులకు సేవ చేయడానికి మాత్రమే ఇది పరిమితమై ఉండేది. ఇంచుమించు ప్రపంచంలోని అన్ని దేశాలలోను రెడ్ క్రాస్ శాఖలు, యుద్ధ సమయాలలో, శాంతి కాలం లోను నిర్విరామంగా పనిచేస్తునే ఉంటాయి. జాతి, కుల, మత విచక్షణా భేదం లేకుండా నిస్సహాయులకు ఇది సేవ చేస్తుంది. శాంతి కాలంలో రెడ్ క్రాస్ కార్య కలాపాలు...ప్రథమ చికిత్స, ప్రమాదాలు జరగకుండా చూడడం, త్రాగే నీటిని పరిశుభ్రంగా ఉంచటం, నర్సులకు శిక్షణ నివ్వడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నడపటానికి మంత్రసానులకు శిక్షణ, వైద్య శాలలను స్థాపించడం, రక్త నిధులు సేకరించడం, మొదలైన పనులు చేస్తుంటుంది. 1965 వియన్నాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో, మానవత, నిష్పాక్షికత, సమ తౌల్యత, స్వతంత్రం, వాలంటరీ సేవ, ఐక్యత, విశ్వజనీయత...ఏడు ప్రాథమిక సూత్రాలు ఆమోదింపబడినవి. ఈ సూత్రాలను ఉద్యమం మొత్తంలో అమలు పరచాలని తీర్మానించ బడింది.1986 లో జరిగిన సదస్సులోనూ మార్పులు చేర్పులు జరిగాయి. 1876 నుండి 1878 వరకూ జరిగిన రష్యా – టర్కీ యుద్ధ సమయంలో ఉస్మానియా సామ్రాజ్యం రెడ్ క్రాస్ కు బదులుగా రెడ్ క్రెసెంట్ ఉపయోగించింది. క్రాస్ గుర్తు క్రైస్తవ మతానికి చెందినదని, దీని ఉపయోగం వలన తమ సైనికుల నైతిక బలం దెబ్బతింటుందని టర్కీ ప్రతిపాదించింది. రష్యా ఈ విషయంలో సంపూర్ణ అంగీకారాన్ని ప్రకటించింది. 1929 జెనీవాలో జరిగిన సదస్సులో 19వ అధికరణ ప్రకారం ఆమోదం పొంది, స్విడ్జర్లాండ్ దేశపు జాతీయ జెండాలోని ఎర్రని బ్యాక్‌గ్రౌండ్‌లో తెల్లని క్రాస్ ను తారుమారు చేసి తెల్లని బ్యాగ్‌డ్రాప్‌లో ఎర్రని క్రాస్‌ను లోగోగా ఏర్పరిచారు. అనేక దేశాలలో రానురాను దీని ఉపయోగం సాధారణ మయినది. రెడ్ క్రాస్ ప్రైవేట్ సంస్థ కింద 1863 లో స్థాపించిన, అలాగే 1919 లో స్థాపింపబడిన, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ, అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ సంఘాల సమాఖ్య, స్విట్జర్లాండ్ లోని జెనీవా నగరంలో ప్రధాన కేంద్రంగా అనుబంధ సంస్థలు పనిచేస్తున్నాయి. హెన్రీ డ్యూనాండ్‌కు 1901లో తొలి నోబెల్ శాంతి బహుమతి లభించింది. రెడ్‌క్రాస్ సంస్థ 1917, 44, 63 సంవత్సరాలలో మూడు సార్లు నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకుంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ ఉద్యమం ఒక అంతర్జాతీయ మానవతావాద ఉద్యమం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవాసంస్థ లన్నింటిలో రెడ్ క్రాస్ సొసైటీ అతి పెద్దది. ఈ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 9.7 కోట్ల మంది సభ్యులు (కార్యకర్తలు) ఉన్నారు. మానవతా వాదాన్ని, మానవుల జీవితాలను, ఆరోగ్యాన్ని కాపాడడానికి అనునిత్యం శ్రమిస్తూ వుంటారు. జాతి, మత, కుల, వర్గ, వర్ణ, వయో భేదాలు లేకుండా సత్సంకల్పంతో పనిచేస్తూ వుంటారు. అత్యవసర పరిస్థితుల నుండి వారి ప్రాణాలను రక్షించడానికి రెడ్ క్రాస్ సంస్థలు ఎంతో కృషి చేస్తాయి. మానవతా దృష్టితో ప్రారంభమైన ఈ రెడ్‌క్రాస్ ఉద్యమంలో నేడు ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయి. భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ 1920 నవంబర్లో 5న స్థాపించబడి, ఢిల్లీ ప్రధానకేంద్రంగా విశేష సేవలు అందిస్తూ, ప్రజాదరణ పొందుతున్నది.ఐఆర్‌సిఎస్ 1920 లో స్వచ్ఛంద మానవతా సంస్థగా స్థాపించబడింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1,100 కి పైగా శాఖల నెట్‌వర్క్‌తో, ఇది విపత్తులు , అత్యవసర సమయాల్లో సహాయం అందిస్తోంది, అలాగే పేదలు, బలహీనుల సంరక్షణను ప్రోత్సహిస్తుంది. ఇది ప్రపంచంలోని అతిపెద్ద స్వతంత్ర మానవతా సంస్థ, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ , రెడ్ క్రెసెంట్ ఉద్యమంలో ప్రముఖ సభ్యసంస్థ. భారత రెడ్‌క్రాస్ మిషన్ అన్ని రకాల మానవతా కార్యకలాపాలను చేపట్టడం, ప్రోత్సహించడం చేస్తోంది.. మానవాళి బాధలను తగ్గించవచ్చు , నివారించవచ్చు తద్వారా శాంతికి మరింత సానుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి దోహదం చేస్తుంది.

# బిజెపి ఆధ్వర్యంలో భూటాన్ నేపాల్ ఆధ్యాత్మిక విహార యాత్ర..

**బెల్లంపల్లి నుండి బయల్దేరి నాయకులు**

**బెల్లంపల్లి,నవంబర్04(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల్ల మల్లారెడ్డి,కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో సోమవారం భారత్ భూటాన్,నేపాల్ ఆధ్యాత్మిక విహార యాత్ర చేపట్టడం జరిగింది.బెల్లంపల్లిలో యాత్రా బస్సును 29వ వార్డు కౌన్సిలర్ అనితా రాజులల్ యాదవ్, జాతీయ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ...భారత్,భూటాన్,నేపాల్ లోని దేవాలయాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు,టూరిస్ట్ ప్రదేశాలు సందర్శించడం జరుగుతుందని తెలిపారు. భూటాన్ లోని బౌద్ధ ఆలయాలు, నేపాల్ లోని పశుపతినాథ్ ఆలయం,మనో కామ్నాదేవి ఆలయం, భారత్ లోని వారణాశి శివాలయం, అయోధ్యలోని శ్రీ రామాలయంతో పాటు టూరిస్ట్ ప్రదేశాలు డార్జిలింగ్, గ్యాంగ్ టక్,బుద్ద గయ అనేక ప్రదేశాలు సందర్శించడం జరుగుతుందని తెలిపారు.రోజూ తమ వృత్తుల్లో నిమగ్నమై ఉండటంవల్ల మానసిక ప్రశాంతత కోసం ఈ యాత్ర చేపట్టడం జరిగింది అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,అశోక్ వర్ధన్,బిజెపి సీనియర్ నాయకులు మున్నారాజ సిసోడియా,అనురాజుల రాజేశ్వర్, కేశవ్ రెడ్డి, గోవర్ధన్,దూది ప్రకాష్,మోహన్, శ్రీరామోజు శ్రీనివాస్, మనోహర్,సుభాష్,తిరుపతి రెడ్డి, మల్లేష్, రాములు, సుదర్శన్, నర్సయ్య, రాజులాల్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ భూములను రక్షించాలని బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో





**బెల్లంపల్లి,నవంబర్ 04(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ భూములను రక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ అన్నారు.ఈ మేరకు పట్టణంలోని రైల్వే స్టేషన్ జాతీయ రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏమాజీ మాట్లాడుతూ...గతంలో ఆలయ భూములు కబ్జా చేశారని కమిటీ సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారని, అధికారులు సర్వే చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపగా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అట్టి భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.అధికారులు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండానే జెసిబిలతో ఆలయ భూములను చదును చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తరలింపుతున్నారని తెలిపారు.ఆలయ భూములను కబ్జా చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.బిజెపి ఆధ్వర్యంలో ఆలయ భూముల రక్షణ కొరకు తీవ్రంగా ఉద్యమిస్తామని, భూములు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల ముసుగులో ఉన్న కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పులగం తిరుపతి,కేశవరెడ్డి,దూది ప్రకాష్, శ్రీనివాస్, దీపారాణి,అశోక్,కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రికి రాత్రే ప్రభుత్వ స్థలం ఆక్రమించి నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై,సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఎంసిపిఐ(యు),ఎన్సీపీ పార్టీ**

**బెల్లంపల్లి,నవంబర్04(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ,సింగరేణి భూములను యథేచ్ఛగా ఆక్రమించుకుంటు న్నారని, సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న స్థలాన్ని ఆక్రమించుకొని సెటర్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై,వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ (యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,ఎన్సీపీ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సింగరేణి భూములను కొంతమంది అధికారులు అండదండలతో కబ్జా చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు.అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, గత ఐదు రోజుల క్రితం బెల్లంపల్లి సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన కాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తి స్థలాన్ని కబ్జా చేసి రాత్రికి రాత్రే నిర్మాణం చేపట్టారని తెలిపారు.ఈ విషయాన్ని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్,చైర్మన్ సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వరకు దానిని తొలగించ లేదని,ఇందులో అధికార పార్టీ నాయకుల అండదండలతో పాటు అధికారుల హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఈ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై,సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ సెటర్ ను తొలగించాలని,లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు



## సంఖాపూర్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు

**రామాయంపేట,నవంబర్ 04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నార్సింగి మండలం సంఖాపూర్ గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ...మెదక్ జిల్లాలోని 475 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసుకుంటున్నామని తెలిపారు.గత ప్రభుత్వంలో ధర్నాలు చేస్తే తప్ప వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు.సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, రైతుల సమస్యలు తీర్చే విధంగా పనిచేస్తామని తెలిపారు.అనంతరం మహిళా మండల సభ్యులు సంఖాపూర్ లో నూతన భవన ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉపాధ్యక్షులు సంతోష్, పర్షరాయుడు,సంఖాపూర్ కేశవులు,రాజాసింగ్, అంచనూరి రాజేష్,ఆకుల శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్,బాచి చందు యాదవ్,దొంతి స్వామి,సిహెచ్ ప్రభాకర్,ఐకెపి ఎపిఎం అశోక్,సీసీ సుల్తానా, ఎంపీడీవో ఆనంద్, తహసిల్దార్ కరీం,శంకరంపేట మాజీ సర్పంచ్ రాజు రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ,ఉపసర్పంచ్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



## కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి..

**కోమటిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి..**
**కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రమేష్**



**రామాయంపేట,నవంబర్ 04(సూర్యరేఖ)** రామాయంపేట శాఖ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కోమటిపల్లిలోని ఐకెపి సెంటర్ ను బిజెపి నాయకులు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రమేష్ మాట్లాడుతూ... రామాయంపేట ప్రాంతంలో నెల రోజుల నుంచి ధాన్యాన్ని ఆరబెడుతున్న పట్టించుకునే నాథుడే లేడని మండిపడ్డారు.అకాల వర్షానికి ధాన్యం నాని ఇబ్బందులు పడుతున్న రైతులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు ప్రారంభం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించాలని,కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షులు దమ్మయ్యగారి భానుచందర్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి,ఆకుల రమేష్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బక్కన్నగారి యాదగిరి,బీజేవైఎం అధ్యక్షులు కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంపదను అక్రమంగా తరలిస్తే చట్ట రిత్యా చర్యలు తప్పవు..

**ఆటవిశాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్**



**రామాయంపేట,నవంబర్ 04(సూర్యరేఖ)** రామాయంపేట అటవీలో ప్రాంతంలో ఎలాంటి నిప్పులు చెలరేగిన ఫారెస్ట్ సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని రామాయంపేట రేంజ్ ఆఫీసర్ కె.విద్యాసాగర్ తెలిపారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కె.విద్యాసాగర్ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అటవీ సంపద అనేది సహజ సంపదని,యువత,ప్రజలు సామాజిక బాధ్యత తీసుకొని అడవిలో నిప్పులు చెలరేగితే ఆర్పివేయాలని పేర్కొన్నారు. అటవీ సంపదను ప్రతి ఒక్కరు సంరక్షించి బాధ్యతగా తీసుకొని రక్షించాలని తెలిపారు. అటవీ విషయంలో ఎలాంటి సమాచారం అందిన మాకు తెలియజేయాలని ఆయన సూచించారు.అడవిలో ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లు నరకడం,మట్టి తరలించ డం చట్టరీత్యా నేరమని తెలిపారు.ఎవరైనా అక్రమంగా అటవీ భూమిని దున్నిన అటవీ శాఖ చట్ట ప్రకారం చట్టరీత్యా శిక్షహరులని పేర్కొన్నారు.ఎవరైనా సరే అటవీ చట్టాలకు లోబడి ఉండాలని పేర్కొన్నారు. అటవీ పరిధిలో ఉన్న 27 గ్రామాలలో ప్రజలకు అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించి వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.రేంజ్ అటవీ పరిధిలో ఉదయం,మధ్యాహ్నం,రాత్రి వేళలో మా పారెస్ట్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని వాటిని రక్షించే ప్రయత్నం చేయాలని ప్రజలకు సూచించారు.

## కుల గణన కుటుంబ సర్వేపై టీచర్లకు అవగాహన..



**నిజాంపేట,నవంబర్04(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం కులగణన,సమగ్ర కుటుంబ సర్వేపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో కుటుంబ సర్వే వివరాలను సేకరించాలని ఆదేశించారని,ఇట్టి కార్యక్రమం పై టీచర్లకు శిక్షణ కార్యక్రమం చేపట్టమన్నారు.ఈ సర్వే నవంబర్ 6 నుండి 18 తారీకు వరకు కొనసాగుతుందని,గ్రామాలలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.ఈ సర్వేలో ప్రతి ఒక కుటుంబ సభ్యుడి ఆధార్ కార్డు,రేషన్ కార్డ్,పట్టా పాసుబుక్,వివరాలను అధికారుల కు తెలపాలని సూచించారు.అలాగే వచ్చిన అధికారులకు మీ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను తెలియజేయాలన్నారు.ఇంటింటి సర్వేలో భాగంగా కుటుంబ యాజమానులకు ఇబ్బంది కలగకుండా సానుకూలంగా సర్వే నిర్వ హించాలని టీచర్లకు సూచించారు.కుటుంబ దరఖాస్తు వివరాలు సేకరించేటప్పుడు తప్పిదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,ఎంపీఓప్రవీణ్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,ఆర్ఐ ప్రీతి, ఎంపిడివో జూనియర్ అసిస్టెంట్ వినయ్,ఆయా గ్రామాల కార్యదర్శిలు వెంకట నరసింహారెడ్డి,ప్రశాంత్ గౌడ్,నర్సింలు, గీతాంజలి, చంద్రహాస్,భాగ్యలక్ష్మి, యాదవ లక్ష్మి, నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి..







**సమగ్ర కుటుంబ సర్వేపై ఉపాధ్యాయులకు రెండో రోజు సర్వేపై అవగాహన..**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్**

**రాజేంద్రనగర్,నవంబర్04** సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ అన్నారు.సోమవారం సర్కిల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉపాధ్యాయులకు రెండో రోజు సర్వేపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.అనంతరం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...పూర్తి సమగ్ర వివరాలతో కూడిన వివరాలను నమోదు చేయాలని సూచించారు.సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వే చేస్తున్నామని,తప్పులకు ఆస్కారం లేకుండా అంకిత భావంతో సిబ్బంది పని చేయాలని సూచించారు.79 అంశాలతో నింపిన షెడ్యూల్ ఫారాన్ని జాగ్రత్తగా భద్రపరచాలని ఎన్యుమరేటర్లకు సూచించారు.ఏ సమస్య తలెత్తిన వెంటనే అధికారులకు తెలియజేయాలని తెలిపారు. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి ఆటంకాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వేలో కుటుంబ యాజమాని,కుటంబ సభ్యుల పూర్తి వివరాలు సేకరించాలన్నారు.సర్వే చేసిన ఇంటికి స్టిక్కర్‌ను అంటించాలని ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు సూచించారు. 150 గృహాలకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించి సంబంధింత కుటుంబ వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.సర్వే వివరాల నమోదులో ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించేది లేదన్నారు.సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని,ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని,ఏ ఒక్క విషయంలో పొరపాటు జరగకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని చెప్పారు.అధికారులు చేపడుతున్న సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్, సిఓ విజయ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కోర్సుల నిర్వహణలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఏ ప్రైవేట్ సంస్థతో అనుబంధం,భాగస్వామ్యం లేదు







**ఉపకులపతి ప్రొఫెసర్ జానయ్య**

**రాజేంద్రనగర్,నవంబర్04** 2 22 జూలై వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కొన్ని ప్రైవేట్ సంస్థలు చేసుకున్న అవగాహన ఒప్పందాలను పునఃపరిశీలన జరిపిన తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఉన్నందున ఈ అవగాహన ఒప్పందాలను రద్దు చేయడం జరిగిందని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.వర్సిటీతో భాగస్వామ్యం ఉందని చెప్పుకొంటున్న ప్రైవేట్ సంస్థలతో ఉన్న ఒప్పందాలను నేడు రద్దు చేశారు.ప్రైవేట్ సంస్థలకు వ్యవసాయ విశ్వవిద్యాలయంతో ఎలాంటి సంబంధం లేదన్న విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, సామాన్య ప్రజలు గమనించాలని సూచించారు. విశ్వవిద్యాలయం ఎలాంటి ప్రైవేట్ సంస్థలతో వ్యవసాయ విద్య కోర్సుల కోసం భాగస్వామ్యం, గుర్తింపు ఇవ్వడం సంబంధం లేదని స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేటు సంస్థలు విశ్వవిద్యాలయం పేరును వాడుకొని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా బ్రోకర్ల ద్వారా సీట్లు ఇప్పిస్తామని,అలాగే విశ్వవిద్యాలయంతో అనుబంధం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం దృష్టికి వచ్చిందని,ఈ విషయాలను నమ్మవద్దని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాహిత ప్రకటన జారీ చేయడం జరిగింది.

# విద్యార్థులకు ఉద్యాన రంగంలో ఉజ్వల భవిష్యత్తు



**తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి**

**ములుగు,నవంబర్ 04** విద్యార్థులు,నిపుణులకు ఉద్యాన రంగంలో భవిష్యత్తులో ఉజ్వల అవకాశాలు ఉన్నాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.సోమవారం ములుగు ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భవిష్యత్తులో ఉద్యానరంగంపై ఆయన మాట్లాడారు..కోవిడ్ అనంతరం మానవ శరీర ఇమ్యూనిటీ ని పెంచేందుకు ఉద్యాన ఉత్పత్తులే కీలకమని ఆయన తెలిపారు.ఇటీవల వివిధ అధ్యయన సంస్థలు. సైతం ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే సరాసరిన రోజుకు 400 గ్రాములు పండ్లు,కూరగాయలు తీసుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు.ఖనిజ లవణాలు,విటమిన్ లకు కూరగాయలు పండ్లు పుష్కల వనరులను ఆయన తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణం నేపథ్యంలో ఉద్యాన విద్యార్థులకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు.ఉద్యాన విద్య పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యాన అధికారులుగా నియమితులవుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్షల ఎకరాల పామ్ ఆయిల్ తోటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో నర్సరీలు, పామాయిల్ తోటల నిర్వహణ,అలాగే పామాయిల్ పరిశ్రమలు వందలాది ఉద్యాన విద్యార్థులను నియమించుకున్నట్లు తెలిపారు. అలాగే ఉద్యాన పంటల ఆధారిత అంకుర సంస్థలు,స్టార్ట్ అప్స్ భారీగా మార్కెట్లో ఉన్నాయని స్వయం ఉపాధికి సైతం ఈ స్టార్ట్ అప్ లు దోహదం చేస్తున్నాయని వెల్లడించారు. "వీటి స్థాపనకు సైతం ఉద్యాన విద్యల్లో డిగ్రీ,పీజీ పూర్తి చేసిన విద్యార్థులు విజయవంతంగా ముందుకు వెళ్తున్నారు. విజయవంతమైన ఎంటర్ప్రెన్యూనర్ కెరీర్ ప్రారంభించారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. సేంద్రీయ ఉద్యాన పంటల క్షేత్రాలకు కన్సల్టెన్సుగా, హెూటల్స్, రిసార్ట్స్,రియల్ ఎస్టేట్ రంగం,ఎయిర్పోర్ట్ సంస్థల్లో ల్యాండ్ స్కేప్ నిపుణులుగా,కంప్యూటర్ ఎయిడెడ్ డిజైనింగ్ ల్యాండ్ స్కేపింగ్ లలో ఉద్యాన విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి పేర్కొన్నారు.అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉద్యాన విశ్వవిద్యాలయం, కళాశాలలు, డిప్లమా కాలేజీలు,ఇతర కళాశాలలో శాస్త్రవేత్తలుగా, ప్రొఫెసర్లుగా అవకాశం సైతం ఉన్నాయి.విత్తన పరిశ్రమ, పురుగుమందుల,తెగుళ్ల మందుల పరిశ్రమలో సైతం వీరికి అవకాశాలు మెరుగేనని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.

## రామాయంపేటలో ప్రజావాణి కార్యక్రమం..

**ప్రజావాణిలో 3 దరఖాస్తులు..**

**తహసీల్దార్ రజనీకుమారి**



**రామాయంపేట,నవంబర్ 04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు రామాయంపేట మండలంలో పలు భూమి సమస్యలకు సంబంధించిన 3 దరఖాస్తులు రాగా డబుల్ బెడ్ రూమ్ సంబంధించిన దరఖాస్తు 1 వచ్చాయని మండల తహసీల్దార్ రజనీకుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రామాయంపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రామాయంపేట మండల వ్యాప్తంగా ఎలాంటి భూమి వివాద సమస్యలు, డబుల్ బెడ్ రూమ్,కళ్యాణలక్ష్మిలకు సంబంధిత ఎలాంటి సమస్యలు ఉన్న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తెలిపారు

## చిలుముల సుహాసిని రెడ్డిని ఘనంగా సన్మానించిన


**కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్**



**శివంపేట్,నవంబర్ 04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సుహాసిని రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సుహాసినిరెడ్డి ని శాలువతో ఘనంగా సత్కరించి సన్మానించారు.అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగాపూర్,కిషన్ నాయక్,గొల్లపల్లి పెద్ద నరసన్న తదితరులు పాల్గొన్నారు.


## చిలుముల సుహాసినిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

**శివంపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు**



**శివంపేట్,నవంబర్ 04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన చిలుముల సుహాసినిరెడ్డికి శివంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో శివంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ,మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్,బాసంపల్లి శ్రీనివాస్,మంతురి రమేష్ గౌడ్,కొడకంచి గణేష్ గౌడ్,సూర్యం చాహన్,గేంసింగ్ నాయక్,ముద్దగాళ్ల నర్సింలు,హమీద్,కె. సత్యనారాయణ, ఆచారి, రాములు,పోచం, గౌస్,రాజునాయక్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రాజేంద్రనగర్,నవంబర్ 04** మైలార్ దేవుపల్లి గ్రీన్ విచ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలలో మంగళవారం ఉదయం 11 గంటలకు 12:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సబ్ స్టేషన్ పరిధిలో గల క్రిస్టల్ టౌన్, మొగల్ కాలేజ్,రహమత్ కాలనీ,సుభాన్ హిల్స్, రాయల్ సి హెూటల్ ప్రాంతం,వాదేయి పహరాన్, అబ్దుల్లా కాలనీ,పటేల్ నగర్,న్యూరి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ విద్యుత్తు అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు







**నిజాంపేట,నవంబర్04(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో సోమవారం ఏకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవానికి విచ్చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావుకు డప్పు చప్పులు పోతరాజు నృత్యాల ప్రదర్శన మధ్య ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని,సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ అందజే స్తామన్నారు.రైతులు అధైర్య పడవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసేటువంటి కొనుగోలు కేంద్రాల వద్దనే వరి ధాన్యాన్ని విక్ర యించాలన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రభాత రావు,రమేష్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, పంజా మహేందర్,దాత్రిక మారుతి, నసీరుద్దీన్, రవీందర్ రెడ్డి కొమ్మట సత్యనారాయణ, నాగరాజు మహేష్, మ్యాదరిరాజు, నరసింహారెడ్డి, చంద్రారెడ్డి, రామచంద్రం, తాహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ పి.రమేష్, ఏపీఎం రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సుహాసిని రెడ్డిని కలిసిన కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు





**కొల్చారం,నవంబర్04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా సుహాసిన్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున శాలువాతో సుహాసినిరెడ్డిని ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురంరెడ్డి,గౌడ సంఘం అధ్యక్షుడు గజినీ వెంకటగౌడ్,ఎస్ఎస్సి జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్, కొల్చారం మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం, కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్ అచ్చన్నపల్లి శ్రీరాములు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీని వాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్లు రామ్ రెడ్డి,నాగరాణి నర్సింలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగం గౌడ్, సత్యనారాయణ, పహాస్, నాగభూషణంగౌడ్, సీనియర్ నాయకులు కుమార్ గౌడ, జనార్దన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,పెద్ద శ్రీశైలం,నరేష్, నర్సా గౌడ్, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాహుల్‌గాంధీకి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలకాలి





**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,నవంబర్ 04**కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.సోమవారం రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం సమావేశాన్ని నిర్వహించారు.కుల గణనను ప్రారంభించేందుకు హాజరవుతున్న యువనేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున బేగంపేట్ ఎయిర్పోర్టుకు తరలిరావాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ కుల ఘనన దేశానికి ఆదర్శంగా ఉండబోతుందన్నారు. కులగణన ఎన్నో దశాబ్దాల తర్వాత జరుగుతున్నది,కుల ఘనన జరిగితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కుల గణన జరిగితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నది పార్టీ అభిమతమని,అందుకే తెలంగాణలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాహుల్ పర్యటనను కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. యువనేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వే ప్రారంభించుటకు విచ్చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,రాష్ట్ర నాయకులు ముంగి జైపాల్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి..

**మెదక్ -సంగారెడ్డి ప్రధాన రహదారిని దిగ్బంధం చేస్తాం..**

**ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్**



**కొల్చారం,నవంబర్04(సూర్యరేఖ)** రెండు రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్లు చేయకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ అన్నారు.కొల్చారం మండల సంగాయిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణలో సోమవారం ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ...వరి కోసి 20 రోజులు అవుతున్న,ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకొని ధాన్యాన్ని తూకం వేయాలని చెప్పారు.వర్షాలు పడడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు రోజుల్లో ధాన్యం తూకం వేసి కొనుగోలు చేయకపోతే సంగారెడ్డి – మెదక్ ప్రధాన రహదారిపై,సీఎం దిష్టిబొమ్మ దహనం చేసి రోడ్డు దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.కాబట్టి తక్షణమే ధాన్యం కొనుగోలు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య రైతులు దేవయ్య లక్ష్మయ్య భూమయ్య,ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న జంపుల భగవాన్ దాసును పరామర్శించిన

**బీఆర్ఎస్ నాయకులు పి.కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్,నవంబర్ 04** ఎర్రగడ్డ ఈఎస్ఐ హాస్పిటల్ లో థైరాయిడ్ గడ్డతో బాధపడుతూ చికిత్స పొందుతున్న జంపుల భగవాన్ దాస్ కు అండగా ఉంటామని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు పి.కార్తీక్ రెడ్డి అన్నారు.సోమవారం సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ వెళ్లి జంపుల భగవాన్ దాస్ ఆరోగ్య బాగోగుల గురించి ఈఎస్ఐ హాస్పిటల్ సూపరిండెంట్ తో మాట్లాడారు.ఈ సందర్భంగా పి.కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ. జంపుల భగవాన్ దాస్ కు అండగా ఉంటామని తెలిపారు. డాక్టర్ రాధికతో జంపుల భగవాన్ దాస్ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించామన్నారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పొరేటర్ లక్ష్మీబాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ,కొంపల్లి జగదీష్,అశోక్ కుమార్,కార్తీక్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.


## వాహనదారుల సమస్యలు పట్టని అధికారులు..

**ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**



**రాజేంద్రనగర్,నవంబర్ 04** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో వాహనదారుల సమస్యలను పట్టించుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ)రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గానగర్ నుంచి అరాంఘర్ వెళ్లే రైల్వే ట్రాక్ బ్రిడ్జి కింద గతంలో వర్షాలు పడి రోడ్డు పూర్తిగా గుంతలు పడిందన్నారు. దీంతో వాహనదారులు రైల్వే బ్రిడ్జి క్రింద నుంచి పోవాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.వాహనదారులు బాబుల్ రెడ్డినగర్ నుంచి అరంఘర్ చౌరస్తా వెళ్లే వరకు ప్రతి రోజు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయన్నారు.మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి గుంతలు పడ్డ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు.

## ఒంటరితనం భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య..



**చేగుంట,నవంబర్ 04 (సూర్య రేఖ)** ఒంటరితనం భరించలేక స్టేషన్ మాసాయిపేట గ్రామానికి చెందిన మండే మనోహర్ (60) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మెదక్ జిల్లా మాసాయిపేట మండలం స్టేషన్ మాసాయిపేట గ్రామానికి చెందిన మండే మనోహర్ గ్రామపంచాయతీ పని చేస్తూ జీవిస్తున్నారు.తన కుమారుడు మన్నె రాకేష్ సుమారు రెండు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటినుంచి మండే మనోహర్ ఒంటరిగా జీవిస్తున్నాడు.ఒంటరితనం జీర్ణించుకోలేక జీవితంపై విరక్తి చెంది ఆదివారం స్టేషన్ మాసాయిపేట్ లోని ఫంక్షన్ హాల్ ముందు ఇనుపరాడుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్య కస్తూరి ఫిర్యాదు కొరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్



'స్వామిరారా', 'కేశవ' తర్వాత హీరో నిఖిల్, డైరెక్టర్ సుధీర్ వర్మ కాంబినేషన్‌లో రూపొందిన సినిమా 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. నిఖిల్ సరసన రుక్మిణీ వసంత్, దివ్యాంశ కౌశిక్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం నవంబరు 8న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో నిఖిల్ మాట్లాడుతూ ఈ చిత్రంపై తనకు నమ్మకముందన్నారు. తాజాగా ఈ చిత్రం ప్రీమియర్‌ను ప్రదర్శించగా మంచి స్పందన వచ్చిందని తెలిపారు. "స్వామిరారా'లో మిస్ అయిన ప్రేమికుడిని 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'లో చూస్తారు. ప్రేక్షకులు మరో ప్రపంచంలోకి వెళ్తారు. ఈ సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక ట్విస్ట్ ఉంటుంది. క్లైమాక్స్‌లో ట్విస్ట్‌ను ఎవరూ ఊహించలేరు. ఈ కంటెంట్‌పై పూర్తి నమ్మకంతో ఈ మాటలు చెబుతున్నా" అని నిఖిల్ ధీమా వ్యక్తంచేశారు. ఈవారం థియేటర్లలో చిన్న సినిమాల హవా.. మరి ఓటీటీలో? 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'ను ఎప్పుడు తీశానో అని చాలామందికి సందేహం ఉందని నిఖిల్ అన్నారు. 'కార్తికేయ' సినిమా తర్వాత దీన్ని తెరకెక్కించాలని అనుకున్నట్లు చెప్పారు.. 'స్పై' కంటే ముందు రావాల్సిన సినిమా ఇదన్నారు. తాను ప్రస్తుతం చేస్తోన్న సినిమా మధ్యలో ఒక షెడ్యూల్ బ్రేక్ రావడంతో దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఇక ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ సినిమాలో మరో నాయికగా నభా నటేష్ కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.




# మహా శివరాత్రికి తమ్ముడు


హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు టాలీవుడ్ హీరో నితిన్ ఇప్పటికే భీష్మ లాంటి హిట్టు అందించిన దర్శకుడు వెంకీ కుడుములతో రాబిన్ హూడ్ సినిమా చేస్తున్న నితిన్ వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి 'తమ్ముడు' సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు-శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ సగానికి పైగా కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మహా శివరాత్రి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో ఊరి ప్రజలంతా తరుముతూ ఉంటే నితిన్ ఒక పాపని భుజాన ఎత్తుకుని పరిగెత్తడం చూడవచ్చు. ఈ సినిమాలో కాంతార ఫేం సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాతోనే తెలుగు సీనియర్ నటి లయ రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. లయ చివరిగా టాటా బిర్లా మధ్యలో లైలా అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ అయ్యింది. ఇక చాలా రోజుల తర్వాత నితిన్ సినిమాతో మళ్లీ తెలుగులో అడుగుపెట్టబోతుంది. ఈ చిత్రంలో నితిన్‌కు అక్కగా లయ నటించనున్నట్లు సమాచారం. కాంతార, విరూపాక్ష చిత్రాల సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నాడు.

# నాని రూట్‌లో వరుణ్‌తేజ్ టీం

## మరి మేకర్స్ ప్లాన్ మట్కాకు కలిసొచ్చేనా..?

టాలీవుడ్ నుంచి విడుదలవుతున్న పాన్ ఇండియా సినిమాలు దాదాపు అన్ని భాషల్లో ఒకే టైటిల్‌తో వస్తుంటాయి. అయితే కొన్ని సార్లు మాత్రం వివిధ భాషల్లో టైటిల్స్ మార్చి రిలీజవుతుంటాయి. రీసెంట్‌గా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని నటించిన సరిపోదా శనివారం పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయగా.. ఇతర భాషల్లో రిలీజయింది.
ఇప్పుడిదే లైన్‌లో వరుణ్ తేజ్ నటిస్తోన్న మట్కా కూడా చేరిపోనుందన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. కరుణకుమార్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం నవంబర్ 14న పాన్ ఇండియ స్థాయిలో విడుదలవుతుంది. కాగా హిందీ వెర్షన్ మట్కా వాసు టైటిల్‌తో విడుదల కానుందట. మేకర్స్ ఇలా హిందీ వెర్షన్‌కు పేరు మార్చడం వెనకున్న సీక్రెట్ ఏంటనేది తెలియాల్సి ఉంది. మరి నానిలాగే వరుణ్ తేజ్హి ట్టును ఖాతాలో వేసుకుంటాడా..? అనేది ఆసక్తి నెలకొంది. మట్కా చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బొమ్మాళి రవిశంకర్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.







# 'భైరవం' అంటూ వస్తున్న బెల్లంకొండ

టాలీవుడ్ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఛత్రపతి వంటి భారీ డిజాస్టర్ తర్వాత ఇప్పటికే టైసన్ నాయుడుతో పాటు బీఎస్ఎస్11 ప్రాజెక్ట్ చేస్తున్న బెల్లంకొండ తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. అల్లరి నరేష్‌కి నాంది లాంటి సూపర్ హిట్ చిత్రంను అందించిన దర్శకుడు విజయ్ కనకమేడల దర్శకత్వంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాకు భైరవం అనే టైటిల్ పెట్టినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తే.. సాక్ష్యం తర్వాత బెల్లం బాబు మళ్లీ సోషియో ఫాంటసీ సినిమాతో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాను శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కే.కే రాధమోహన్ నిర్మిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో నారా రోహిత్, మంచు మనోజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమిళంలో ఘన విజయం సాధించిన 'గరుడన్' సినిమాకు ఇది రీమేక్ అని తెలుస్తుంది. స్నేహం, నమ్మక ద్రోహం.. ఈ నేపథ్యంలో కథ సాగుతుంది. ఇవే కాకుండా బెల్లంకొండ నటిస్తున్న టైసన్ నాయుడు సినిమా విషయానికి వస్తే.. భీమ్లానాయక్ ఫేమ్ సాగర్ కే చంద్ర ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. 14 రీల్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్ తో రామ్ ఆచంట - గోపి ఆచంట ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అనే సీరియస్ పోలీస్ పాత్రలో బెల్లంకొండ కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. బీఎస్ఎస్11 ప్రాజెక్ట్ విషయానికి వస్తే.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ సినిమాకు కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించనున్నాడు. హారర్ మిస్టరీ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించబోతుంది. ఇక ఈ మూవీ లాంచ్‌కి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# విజయ్ దేవర కొండ సినిమాలో ది మమ్మీ యాక్టర్

విజయ్ దేవర కొండ చివరగా కల్కి 2898 ఏడీ చిత్రంలో గెస్ట్ రోల్‌లో మెరిసిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో పెట్టాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తోన్న సినిమా వీడీ 14. టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూ సినిమా ఇంట్రో ఎలా ఉండబోతుందో తెలియజేస్తూ రిలీజ్ చేసిన ప్రీ లుక్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో ది మమ్మీ, ది మమ్మీ రిటర్న్స్ లాంటి ఐకానిక్ రోల్స్‌తో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న సౌతాఫ్రికన్ నటుడు అర్నాల్డ్ వొస్లో కీలక పాత్రలో కనిపించబోతున్నాడన్న వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. మేకర్స్ అర్నాల్డ్ వొస్లోను ఫైనల్ చేశారని టాక్ వినిపిస్తుండగా.. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే నిజమైతే విజయ్ దేవరకొండ సినిమాకు సూపర్ హైప్ తెస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే లైగర్‌లో మైక్ టైసన్‌ను తీసుకున్నప్పటికీ భారీ డిజాస్టర్‌గా నిలిచింది. అయినప్పటికీ వీడీ 14లో ఇంటర్నేషనల్ స్టార్ అర్నాల్డ్ వొస్లో జాయిన్ అయ్యాడన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండ మరోవైపు గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో కాప్ డ్రామా వీడీ 12 చేస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,